**Publication : Sakshi** **Date : Saturday, 9th November, 2013**
**Edition : Visakhapatnam**

# ఆరేళ్లలో లాభాల్లోకి వస్తాం

## ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ సీఈఓ నందగోపాల్

సాక్షి, విశాఖపట్నం: ఆరేళ్లలోనే తమ సంస్థ లాభాల్లోకి రానున్నట్లు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ సీఈఓ నందగోపాల్ వెల్లడించారు. శుక్రవారమిక్కడ విలేకరులతో ఆయన మాట్లాడారు. 'ఎనిమిదేళ్లలో బ్రేక్ ఈవెన్‌కు వస్తుందన్న లక్ష్యంతో సంస్థను ప్రారంభించాం. కానీ అనూహ్యంగా టర్నోవర్ పుంజుకున్న దృష్ట్యా ఆరేళ్లలోనే లాభాల్లోకి వస్తామనే నమ్మకం కలిగింది' అని చెప్పారాయన. సంస్థ ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిందని, రూ.5 వేల కోట్ల టర్నోవర్ నమోదయిందని తెలియజేశారు. "దేశ వ్యాప్తంగా నమోదవుతున్న టర్నోవర్‌లో ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే 20 శాతం వస్తోంది. మా ఖాతాదారులందరికీ డెబిట్ కార్డు తరహాలో హెల్త్ క్లెయిమ్ కార్డులు జారీ చేస్తున్నాం. దేశంలో ఉన్న 4 వేల నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఎక్కడికెళ్లినా ఎలాంటి అభ్యంతరం లేకుండా వాడుకోవచ్చు" అని వివరించారు. తమ ఖాతాదారులందరికీ డీమ్యాట్ పద్ధతిని అమలు చేస్తున్నట్టు చెప్పారు